LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్‌రైతు

గూడూరులో

డా. శ్రీనివాసులరెడ్డి గారి హాస్పిటల్ బాడుగకు

గూడూరులో ప్రముఖ హాస్పిటల్‌గా పేరొంది ప్రైవేట్ రూమ్స్, ఆపరేషన్ థియేటర్, 20 బెడ్స్ వార్డు, కన్సల్‌టేషన్ రూము, పేషెంట్స్ వెయిటింగ్ హాలు, ల్యాబ్, మెడికల్ షాపు, వాచ్‌మెన్ క్వార్టరు, ఫర్నిచరుతో సహా అన్ని వసతులు కలిగిన శోభ హాస్పిటల్ బాడుగకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి

ఫోన్స్ : 335038 (R), 326184 (O), నెల్లూరు
08624 - 51360 (గూడూరు)

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 71 | సంచిక : 47 | 24.11.2000 శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.2.00లు | జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

కడుపుకు తినేది అన్నమే అయితే వీరెవరూ ఇక ఒక్క క్షణం కూడా ఖాకీ చొక్కా తొడగలేరు!

# పోలీసుదొంగలు దొరికిపోయారు!

* పాత ఎస్పీ దొరవారే ప్రజలను దోచిన ముఠాకు నేత!
* ఎ.సి.బి. డైరెక్టర్‌గారి స్వంత తమ్ముడు అవినీతికి సామ్రాట్!
* వంచకులను పట్టిన ఎస్.ఐ. ఆ వంచనలో భాగస్వామి!

నెల్లూరు పోలీసుల పాపం పండింది; పండి బ్రద్దలైంది; దానంతట అది బ్రద్దలు కాలేదు. గ్రీన్ గ్లోరి కంపెనీ పేరుతో కొందరు మోసగాళ్లు ప్రారంభించిన దగాకోరు పథకం కేవలం జిల్లా పోలీసు అధికారుల సహకారం, ప్రమేయం, ప్రేరణలతో నడిచిందని ఎస్పి గారు స్వయంగా ప్రకటించి చరిత్ర సృష్టించారు. ఒక పోలీసు అధికారి, తమ శాఖ అవినీతిని, మోసాన్ని ఇంత నిర్భయంగా, నిజాయితీగా, నిస్సంకోచంగా బయటపెట్టడం రాష్ట్ర చరిత్రలోనే కాదు, దేశ చరిత్రలో కూడా ఎప్పుడూ మనం వినలేదు; కనలేదు; కలగననూ లేదు.

గ్రీన్‌గ్లోరి వ్యవహారం సమస్తం వట్టి మోసమని జమీన్‌రైతు పత్రికలో ఆరేడు నెలల క్రితమే విపులంగా వార్తలు వ్రాశాము. అప్పటి ఎస్పి నరసయ్య ఈ వంచకుల ముఠాకు నేత అని కూడా ప్రకటించాము. అధికారం చేతిలో గల వారే అక్రమాలకు సూత్రధారులైతే ఏమి జరుగుతుంది? ఆ వార్తలు తమకు కన్పడనట్లే, తమకు సంబంధించినవి కానట్లే కళ్లు మూసుకున్నది పోలీసు యంత్రాంగం. ప్రభుత్వం నరసయ్య గారికి డిఐజి ప్రమోషన్ ఇచ్చి సత్కరించింది. అప్పుడు డిఐజిగా వుండిన మరొక వెన్నెముకలేని దొరగారికి ఐజిగా పదోన్నతి కల్పించింది. అందులో పొరపాటు ఏదీ లేదు. మన ప్రభుత్వాల తీరే అంత. సర్కారును నడిపే రాజకీయ నేతలు ఇటువంటి అధికారుల కంటే హీన సంస్కారులైనప్పుడు, ప్రభుత్వ చర్యలు అంతకంటే గొప్పగా ఎట్లా వుంటాయి. నరసయ్యగారి ప్రమోషన్‌తోనే ఈ వంచన కూడా సమాధి అయిపోయిందని అందరూ భావించారు; మర్చికూడా పోయారు.

## కొత్త ఎస్పీ నీతి, నిర్భీతి కలా నిజమా అనిపిస్తున్నది!

కాని కొత్త ఎస్పి శ్రీనివాసరెడ్డి గారు ఆ సమాధిని త్రవ్వి, అస్థిపంజరాలను బయట పెట్టడంతో యావత్ నెల్లూరు జిల్లా ప్రజానీకం విస్తుపోతున్నది. జనం ఆశ్చర్యం జరిగిన మోసం పట్ల కాదు, జరిగిన మోసాన్ని వెలికి తీసిన ఎస్పి గారి సాహసానికి!

ఇంటిదొంగను ఈశ్వరుడు సైతం పసికట్టలేడని సామెత. కాని శ్రీనివాసరెడ్డి గారు ఒకటికి 120 మంది ఇంటి దొంగలను గుర్తించి, జుట్టు పట్టి ఈడ్చి, వీధిలోకి విసిరి వేశాడు. ఈ పథకం నిర్వహించిన ఇద్దరు గజదొంగలు - రవీంద్రరాజు, యువరాజు - ఆయన

తారువ 7వ పేజీలో

D.R. UTTHAMA DAYS INN

# కృతజ్ఞతాంజలి

D.R. UTTHAMA DAYS INN

అనుకోని ముహూర్తానికి ప్రారంభం చేయవల్సి వచ్చినందున, ముహూర్తానికి ముందు అందరినీ ఆహ్వానించేందుకు తగిన వ్యవధి లేనందున, అందరినీ పిలువలేకపోయాం! నెల్లూరీయుల ఆశీస్సులే కొండంత అండగా, వారి అభిమానం, ఆదరణ గుండెంతా నిండగా, నవంబర్ 9వ తేది ప్రారంభించబడిన మా (మీ) **డి.ఆర్. ఉత్తమ డేస్ ఇన్** ప్రారంభోత్సవ సంబరానికి విచ్చేసి, అమూల్యమైన సలహాలు, సూచనలు మాకు అందించి, మాపై అనురాగపుజల్లులను కురిపించిన మిత్రులకు, సింహపురి ప్రజలకు, పార్టీలకతీతంగా విచ్చేసి దీవించిన రాజకీయ ప్రముఖులకు, భుజంతట్టి ప్రోత్సహించిన పారిశ్రామిక వేత్తలకు, నిర్మాణ దశలో తమ పూర్తి సహాయ సహకారాలు అందించిన అధికార, అనధికార ప్రముఖులకు, అన్నివేళలా మమ్ము వెన్నంటి వుండి చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికీ **మా కృతజ్ఞతాంజలి.**



మీ సేవలో తొలిమెట్టుపై వున్న మేము, భవిష్యత్తులో మీ అందరి అభిరుచులకు అనుగుణంగా మీ ఊహలకు ప్రతి రూపంగా మా (మీ) **డి.ఆర్.** ను ఉత్తమ రీతిలో తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, ఉత్తమ అభిరుచులతో అత్యుత్తమ సేవలు అందిచడానికిసిద్ధంగా వుంటామని తెలియజేసుకుంటూ... ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు వుంటాయని ఆశిస్తూ...

మీ

కొడవలూరు ధనుంజయరెడ్డి

ఛైర్మెన్ & మేనేజింగ్ డైరెక్టర్

మరియు హోటల్ సిబ్బంది

Registered : RN 1156 / 57
No. A.P. / VJA / 52 / 8 / 2000


# శ్రద్ధాంజలి

పేదల పాలిటి పెన్నిధి,
బడుగువర్గాల ఆశాజ్యోతి,
నిరాడంబరుడు, స్నేహశీలి

జననం
26.11.1947



మరణం
1.12.1995

## కీ॥శే॥ శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి గారు

ఒంగోలు పార్లమెంటు మాజీ సభ్యులు

**పంచమ వర్ధంతి**

సందర్భంగా వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ ...

**కుటుంబసభ్యులు మరియు అభిమానులు**

1.12.2000 తేది శుక్రవారం ఉదయం 11 గంటల నుండి నెల్లూరు, రంగనాయకులపేటలోని శ్రీ రాఘవ కళ్యాణ మండపము నందు అన్నదాన కార్యక్రమము జరుగును.